హైదరాబాద్ వార్త



## వేగంగా కొనసాగుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరభివృద్ధి పనులు





పనులను చేపడుతున్న దృశ్యం
80 శాతం పూర్తయిన రోడ్డు

ప్రపంచ స్థాయి సౌకర్యాల కల్పన.. ఆధునిక మేళవింపుతో పునర్నిర్మాణం కోసం రైల్వే మంత్రిత్వ శాఖ చేపట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. రూ. 720 కోట్ల వ్యయంతో 36 నెలల్లో పూర్తి చేయడానికి మెసర్స్ గిర్ధారిలాల్ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ఈపిసీ విధానంలో నిర్మించేందుకు పనులను రైల్వే మంత్రిత్వ శాఖ అప్పగించింది. దీనికి అనుగుణంగా నిర్ణీత వ్యవధిలో పనులు పూర్తయ్యేలా ప్రస్తుత స్టేషన్ భవనానికి రెండు వైపులా పనునులు చేస్తున్నారు. ఉత్తరం వైపు ఉన్న బుకింగ్ కార్యాలయం స్థానంలో ప్రయాణికుల సేవలకు అంతరాయం కలుగకుండా నిర్మాణ కార్యకలాపాలను సులభంగా చేయడానికి తాత్కాలిక బుకింగ్ కార్యాలయం నిర్మించారు. అదేవిదంగా కొత్త ఆర్ఎఫ్ భవనం పనులు పూర్తి అవ్వడంతో పాటు ఇతర పునరాభివృద్ధి పనుల కోసం నిర్మాన పనులు పురోగతిలో ఉన్నాయి.

మిగతా సిటీ 3వ పేజీలో

## కుమారుడి ప్రాణం తీసిన తల్లిదండ్రుల వివాదం

### టెన్త్ విద్యార్థి బలవన్మరణం

కంటోన్మెంట్, జనవరి 19 ప్రభాతవార్త: తల్లిదండ్రులు తరుచుగా గొడవ పడుతున్నారని మనస్తాపం చెంది ఓ విద్యార్థి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన తుకారాంగేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ అంబటి అంజనేయులు తెలిపిన వివరాల ప్రకారం తుకారాంగేట్ ఎంసిహెచ్ క్వార్టర్స్‌లో నివాసం ఉంటున్న దివ్య, మురళీలకు చెందిన కుమారుడు రాహుల్ (15) లాలాగూడ లోని రైల్వే మిక్స్‌డ్ హై స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడు. తండ్రి మురళీ మద్యానికి బానిసై భార్య దివ్యతో తరుచుగా గొడవ పడుతు న్నాడు. అదే విధంగా గురువారం సాయంత్రం ఇంట్లో తల్లిదండ్రులు గొడవ పడుతున్న విష యాన్ని గమనించి తల్లి తండ్రిలిద్దరిని సము దాయించాడు. కొద్ది సేపటి తరువాత తండ్రి బయటికి వెళ్ళాడు. అదే విధంగా తల్లి కూడా తన కూతురును వెంట పెట్టుకొని టైలర్ షాప్‌కు వెళ్లింది. ఇంట్లో ఎవరులేని సమయంలో మన స్తాపం చెంది ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ కేసును తుకారాంగేట్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# పబ్బుల్లో అభద్రత



### భద్రత ప్రమాణాలు ఎంతవరకు ప్రామాణికం

హైదరాబాద్ పబ్‌లలో పరిస్థితి ఏంటీ ? ఇదే విషయాన్ని అగ్నిమాపక విభాగం, పోలీస్ అధికారులను అడిగితే.. ఇప్పటివరకు పబ్‌లో భద్రత ఉందా అన్నకోణంలో తనిఖీలు చేయలేదనే సమాధానం వినిపిస్తుంది. వందలామదంది యువతీయువకులు నిత్యం పబ్‌లకు వస్తూ వేడుకలు జరపుకుంటారు. అయితే ఇక్కడి పబ్‌లలో ప్రాణాలకు రక్షణ ఉందా..? అనుకుకోని ప్రమాదం జరిగితే సురక్షితంగా బయటపడగలమా.. మద్యం మత్తులో ఉండే వారిని నిర్వాహకులు జాగ్రత్తగా బయటకు పంపగలా ..అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

**జూబ్లీహిల్స్‌లో 6 పబ్‌లపై కేసులు**

జూబ్లీహిల్స్‌లోని ఆరుపబ్బులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. పబ్‌లలో భారీ శబ్దాలు మ్యూజిక్ పెడుతున్నారని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశారు. జూబ్లీహిల్స్ రోడ్‌నెంబర్ 35క్లబ్ రోగ్‌పబ్, రోడ్‌నెంబర్ 45లో పోర్టు పోర్టుపబ్, హాలో కాక్‌టేయిల్,ఫ్యాట్ ఫిజీషియన్ పబ్, రోడ్‌నెంబర్ 10లోని జీరో 40 పబ్‌లపై కేసులు నమోదు చేశారు. ఈదాడులలో ఎలాంటి లైసెన్స్‌లేకుండా భారీ శబ్దాలతో పబ్బులలో మ్యూజిక్ నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.

కళ్లు జిగేల్‌మనే లైటింగ్.. నిత్యం వేలమంది యువతీ, యువకులు పబ్‌కు వస్తుంటారు. నిర్వాహకులు కస్టమర్లను చిన్నద్వారం గుండా లోపలికి పంపిస్తారు. లోపలక అంతా ఒకగుహలా ఉంటుంది. పబ్‌లలో కళ్లు జిగేల్ మనిపించే లైటింగ్‌లకు ప్రాధాన్యం ఇస్తారు. డై డిస్కో, కలర్ లైటింగ్ వంటి వ్యవస్థలను పబ్‌లలో అమరుస్తుంటారు. ఈవెలుగుల్లో కుర్రకారు నృత్యాలు చేస్తూ హంగామా చేస్తుంటారు. అయితే ఈలైటింగ్‌ల నుంచి అతిప్రమాదకరమైన వేడి వస్తుంటుంది. ఈవేడి పార్టీ ప్రియులమీద ప్రభావం చూపించకుండా నిర్వాహకులు సెంట్రల్ ఏసీ సిస్టమ్‌ను అమరుస్తారు. అయితే ప్రతినాలుగు నెలలకోసారి ఒక్కడ వాడే వైరింగ్ మార్చాల్సి ఉంటుంది. కానీ నిర్వాహకులు కక్కుర్తి కొద్ది పాత వైర్లనే జాయింట్‌లు చేసి నడిపిస్తుంటారు. ఇక్కడ ఏర్పడే షార్ట్ సర్క్యూట్ అగ్ని ప్రమాదాలకు దారి తీస్తుంది. గతంలో ముంబైలో జరిగిన ఓ దుర్ఘటకు ఇదే కారణమని పోలీసులు విచారణలో తేల్చారు.

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త: బహుళ అంతస్తులు నిర్మిస్తున్న యజమానులు ఎలాంటి భద్రతా నిబంధనలు పాటించకుండానే పబ్బులు, హోటళ్లు, ఆసుపత్రులు, బార్అండ్ రెస్టారెంట్లకు అద్దెకు ఇస్తున్నారు. మూడు కమిషనరేట్ల పరిధిలో 600 లకుపైకుపైగా బార్అండ్ రెస్టారెంట్లు ఉండగా.. వాటిలో సుమారు 130 వరకు పబ్‌లుగా మార్చేశారు. వీటిలో నిర్వాహకులు బహుల అంతస్తుల్లోని 3,4ఫ్లోర్ లలో నిర్వహిస్తుంటారు. వీటిలో 80శాతంపైగా భవనాలకు ఎలాంటి ఫైర్ అనుమతులు లేకుండానే నిర్వహిస్తున్నారు. **హోరెత్తించే సంగీతం..** హోరెత్తించే సంగీతమే పార్టీలలో కీలకం. వేల వాట్ల సంగీతం బయటివారికి వినిపించకుండా పబ్ నిర్వాహకులు సౌండ్‌ప్రూఫ్ ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. లేదంటే సిటీపోలీస్ యాక్ట్ ప్రకారం

మిగతా సిటీ 2వ పేజీలో

- అడ్డగోలుగా ఇంటీరియల్ డిజైనింగ్ డిజేల ఏర్పాటు
- పరిమితికి మించి శబ్దకాలుష్యం, స్థానికులకు ఆటంకం
- అనుకోని సంఘటనలు జరిగినప్పుడు నోటీసులు జారీ
- చూసీచూడనట్లుగా
- పోలీస్, ఎక్సైజ్ అధికారుల తీరు
- అత్యధిక పబ్బుల్లో భద్రతా ప్రమాణాలు అంతంత మాత్రమే
- నిర్వాహకులకు రాజకీయ అండదండలు ఉండటమే కారణం





# జుయ్ జుయ్ మంటూ.. ఆకాశంలో మేఘాలను తాకుతూ..

**వింగ్స్ ఇండియా ఏవియేషన్ షోలో ప్రత్యేక ఆకర్షణగా బోయింగ్ 777**

**రంగు రంగుల హెలికాప్టర్లు, రాత్రి సమయంలో వెలుగులు చిమ్ముతూ కనువిందు**





జుయ్ జుయ్ మంటూ ఆకాశంలో మేఘాలను తాకుతూ వెళ్లే అద్భుతమైన విమానాలు,సరుకు రవాణాచేసే అతిపెద్ద విమానాలు,విభిన్న మైన తరహా లో ఉన్న బిజినెస్ విమానాలు,రంగు రంగుల హెలికాప్టర్లు, రాత్రి సమయంలో వెలుగులు చిమ్ముతూ తొలిసారిగా కనువిందు చేయనున్న డ్రోన్‌లు ఇలా విభిన్న రకాల విమానాల ప్రదర్శనలకు బేగంపేట విమానాశ్రయం వేదికైంది. పూర్తి వివరాలు మైయిన్‌లో..

## బిల్డింగ్‌పై నుండి పడి కార్మికుడి మృతి



మృతి చెందిన కార్మికుడు దైవభ్రత వెహారా

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 19, ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు బిల్డింగ్‌పై నుండి పడి కార్మికుడు మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చత్తీస్గడ్‌కు చెందిన దైవభ్రత వెహారా (18) కెపిహెచ్‌బి కాలనీలోని రెండవ ఫేస్‌లో గల నూతనంగా నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్‌లో ఫాల్ సీలింగ్ పని చేస్తు న్నాడు. గురువారం సాయంత్రం పని పూర్తి చేసుకున్న అనంతరం మెట్లపై నుండి దిగుతుండగా ప్రమాదవశాత్తు లిఫ్ట్ గుంత లో పడిపోయాడు. తీవ్రగాయాలు కావడంతో ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ మేరకు కేసును కెపిహెచ్‌బి కాలనీ పోలీసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య



పేట్ బషీరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త : మనస్థాపంతో వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాజుల సాయిచ్చి (26) 3 సంవత్సరాల నుండి తన భర్తతో గొడవ కారణంగా తల్లి దగ్గరే ఉంటుంది. తన భర్త, పిల్లలు తనకు దూరంగా ఉండడంతో మన స్థాపం చెంది గురువారం రాత్రి ఇంట్లోని ఫ్యాన్‌కు చీరతో ఉరి వేసుకుని చనిపోయినట్లు తెలిపారు. ఈ మేరకు పేట్ బషీరా బాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

**అఖిల భారత సంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి)**



మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతి పత్రాన్ని అందజేసిన కెకెసి నాయకులు

సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: కేవలం శ్రమశక్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డును ఏర్పా టు చేసి, ప్రతి నెల ఆటో డ్రైవర్‌కు 12 వేలు ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను అఖిల భారత సంఘటిత కార్మికుల, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు కెకెసి ఛైర్మన్ కౌశల్ సమీర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేసింది. ఈ సందర్భంగా కౌశల్ సమీర్ మాట్లాడుతూ బైక్ ట్యాక్సీ వాలను రద్దు చేయాలని, ట్రాన్స్ పోర్టు వ్యవస్థలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కా రించాలని, ఇప్పటికే తమ సమస్యలను పలు మార్లు మంత్రికి విన్నవించడం జరిగిందన్నారు. మంత్రిని కలిసిన వారిలో కెకెసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పింగిలి సంపత్‌రెడ్డి, ఆటో విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రాక్ష మల్లేష్, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రియల్టర్ కార్తికేయపై కేసు నమోదు

హైదరాబాద్, జనవరి 19,ప్రభాతవార్త: జూబ్లీహిల్స్ రాష్‌డ్రైవింగ్ కేసు దర్యాప్తులో కీలకమలుపు తిరిగింది. లంబోర్గిని కారు నడిపింది ప్రముఖ రియల్టర్ కార్తికేయ మ్యాడం అని హైదరాబాద్ పోలీసులు గర్తించారు. ఇటీవల "ఎక్స్" ట్విటర్‌లో వీడియో పోస్టు గుర్తించి పలు సెక్షన్లకింద కేసు నమోదైన విషయం తెలిసిందే..కారు రిచ్ మౌంట్ వెంచర్స్ సంస్థ అధినేత కార్తికేయ పేరు మీద ఉన్నట్లు తేలడంతో అతడి కోసం పోలీసులు ఆయన కోసం గాలిస్తున్నారు. రెండు నెలల క్రితం కారు జూబ్లీహిల్స్ నుంచి బంజారాహిల్స్ వైపు కార్తికేయ నడిపినట్లు విచారణలో వెల్లడైంది. కాగా ప్రస్తుతం కార్తీకేయ దుబాయ్‌లో ఉన్నట్లు సమాచారం. దీంతో ఆయన మీద చర్యలకు పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు.

## విహెచ్‌పి మాతృ శక్తి ఆధ్వర్యంలో మహా సత్సంగ్



చార్మినార్,జనవరి 19 ప్రభాతవార్త : విశ్వ హిందూ పరిషత్ మాతృశక్తి ఆధ్వర్యంలో శుక్రవారం పాతబస్తీ లాల్‌దర్వాజలోని శివాలయంలో మహా సత్సంగ్ కార్యక్రమం జరిగింది. 2021 సంవత్సరంలో శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్ట్ అభ్యాన్‌లో ప్రారంభమైన మహా సత్సంగ్ కార్యక్రమం 150 వారాలు పూర్తి అయ్యేలోపే అయోధ్య గుడి దర్శనం చేసుకోబోతున్నామని విహెచ్‌పి మాతృ శక్తి ప్రతినిధులు తెలిపారు.కాగా శు క్రవారం శివాలయంలో జరిగిన మహా సత్సంగ్ కార్యక్రమంలో విహెచ్‌పి మాతృ శక్తి ప్రతినిధులు వసుమతి,శ్వేత,సరిత, కవిత, ప్రశాంతి,ఉమా గోపీనాథ్,పుష్పాంజలి,స్వర్ణలత,స్వప్న పాల్గొన్నారు.

### కస్తూర్బాగాంధీ మహిళా కళాశాలకు న్యాక్ ఏ + గ్రేడ్

కంటోన్మెంట్, జనవరి 19 ప్రభాతవార్త: గ్రేటర్ హైదరాబాద్‌లోని వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన మహిళా కళాశాలకు కస్తూర్బాగాంధీ డిగ్రీ, పిజి కళాశాలకు న్యాక్ ఏ + గ్రేడ్ రావడం అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ ఏ.రాజశ్రీ శుక్రవారం తెలిపారు.

# గాంధీకి రోగుల తాకిడి

### రోజురోజుకు ఆస్పత్రికి పెరుగుతున్న రోగుల సంఖ్య



1163 మందికి బ్లాక్ ఫంగస్ సర్జరీలు జరిపారు. వైద్య సేవలు అందిస్తు గాంధీ ఆస్పత్రి వైద్యులు వారి కృషిని చాటుకుంటున్నారు కేవలం తెలంగాణ ప్రజలకే కాకుం డా పక్క రాష్ట్రల నుంచి వచ్చే రోగులకు కూడా అత్భుతమైన వైద్య సేవలు అందిస్తున్నారు.

సికింద్రాబాద్, జనవరి 19 ప్రభాతవార్తః కార్పొరేట్ వైద్యానికి ధీటుగా అత్యాధునిక వైద్య పరికరాలతో జరుగుతున్న వైద్యంతో సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రికి రోగుల తాకిడి ఎక్కువవుతోంది. కొంతకాలం కిందటి వరకు గాంధీ ఆస్పత్రి అంటేనే ప్రాణాలు పోయినట్లేనని భావించే రోగులు ఇప్పుడు ఎందో ధైర్యంతో గాంధీ ఆస్పత్రిలో చికిత్సలు పొందేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. కార్పొరేట్ ఆస్పత్రులలో ఉన్నవాటికంటే అత్యాధునిక వైద్య పరిక రాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల పేదలకు కూడా కార్పొరేట్ వద్యెం అందించడంలో డార్టర్‌లు విజయం సాధిస్తున్నారు. ప్రైవేట్ ఆస్పత్రులలో రోగులను భ్రతుకుతారననే నమ్మకం లేదు, ఇంటికి తీసుకువెళ్లండి అని పంపివేసిన రోగులకు కూడా గాంధీ డాక్టర్లు ప్రాణాలను పోశారు. ముఖ్యంగా కోవిడ్ సమయంలో గాంధీ ఆస్పత్రి డాక్టర్‌లు ప్రాణాలను ఫణంగా పెట్టి అందించిన వైద్యంతో అనేకమంది కోవిడ్ పేషెంట్‌లు ప్రాణాలను దక్కించుకున్నారు. దాదాపు లక్ష మందికి కరోనా బాధితులకు చికిత్స అందించింది. 1698 కోవిడ్ డెలివరీలు చేశారు, అలాగే

**పేదలకు మెరుగైన వైద్యం అందిస్తున్నాము**
**సూపరింటెండెంట్ డాక్టర్ రాజారావు**



సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో అత్యాధునిక వైద్య పరికాలు ఏర్పాటు చేసుకొని పేదలకు కూడా మెరుగైన వైద్యం అందజేస్తున్నాము. ఆస్పత్రి లోని ప్రతి విభాగంపై ప్రత్యేకశ్రద్ధపెడుతున్నాము. ప్రతి రోగికి కూడా సొంతమనిషికి చికిత్స జరుపుతున్నంత ప్రేమతో వైద్య సేవలు అందిస్తున్నాము. రోగులకు సేవలు అందించ డంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాము.

**గాంధీలో మోకాలి చిప్పల మార్పిడి**

వయసు వచ్చేటప్పటికి మోకాలి చిప్పల అరుగుదలతో వృద్దులు పడే బాధ వర్ణణాతీతం. వైద్యం చేయించుకోవాలంటే లక్షలతో కూడుకున్న వ్యవహారం. దీంతో అనేక మంది బాధలు భరిస్తూనే కాలం వెళ్లదీస్తుంటారు. ఆర్థిక స్తోమత బాగున్నవారు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటారు. ఇప్పుడు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో కూడా అత్యాధునిక యంత్రపరికరాలతో మోకాలి చిప్పలను కూడా మార్పిడి చేస్తున్నారు. లక్షల విలువచేసే మోకాలి చిప్ప మార్పిడీలకు గాంధీ ఆస్పత్రిలో డిమాండ్ పెరిగింది. రోజురోజుకు మోకాలిచిప్ప మార్పిడి కోసం రోగులు క్యూలు కడుతున్నారు.

**దినదినాభివృద్ధి..**

**అత్యాధునిక వైద్య పరికాల ఏర్పాటు**

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో ఇప్పటికే అత్యాధునిక వైద్య పరికరాలు సమకూర్చుకున్నారు. దీంతో పాటు 100 కోట్లతో అత్యాధునాతన వైద్య పరికరాలు ఏర్పాటు చేసుకుంటున్నారు. గతంలో కూడా రూ. 2. 14 కోట్ల విలువచేసే సీటీస్కాన్, రూ. 55 కోట్లతో ఇతర నిర్మాణ పనులు, రూ. 2 కోట్లతో వంద పడకల ఐసీయూ పనులు, దాదాపు కోటి రూపాయలతో పేషెంట్ అటెండర్‌ల షల్టర్ ప నులు, రూ. 30కోట్లతో సేటట్ ట్రాన్స్‌ప్లాంట్ సెంటర్ ఏర్పాటు చేశారు. రూ. 20 కోట్లతో తొలిసారి బయోమెడికల్ ఎక్విప్మెంట్ మెయిం టనెన్స్ పాలసీని తీసుకువస్తున్నారు, దీనివల్ల అన్ని ఆస్పత్రుల్లో వైద్య పరికరాలు ఎప్పటి కప్పుడు క్రీయాశీలకంగా ఉండనున్నాయి రూ. 13కోట్ల విలువైన ఎంఆర్ఐ మిషన్, రూ. 9 కోట్లత విలువైన క్యాత్‌లాబ్‌ను ఏర్పాటు చేశారు.

## అంబేద్కర్ ఓపెన్ వర్శిటీ డిగ్రీ 3, 5సెమిస్టర్ పరీక్ష ఫీజు గడుపు జనవరి 23వరకు పెంపు

బేగంపేట జనవరి 19,ప్రభాతవార్త : అంబేద్కర్ ఓపెన్ వర్శిటీ డిగ్రీ 3వసెమిస్టర్ మరియూ 5వ సెమిస్టర్ పరిక్ష ఫీజు గడువు జనవరి 23వరకు పొడిగించినట్లు అభ్యసత కేంద్రం కో ఆర్డినేటర్ డా.మారోజు రమాచారి తెలిపారు. ఓపెన్ వర్శిటీ ద్వితీయ,మరియూ తృతీయ సంవత్సరం ట్యూషన్ ఫీజు 23తేదీలోపు చెల్లించిన వారికి పరిక్ష ఫీజు,రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది.విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 23 తర్వాత ట్యూషన్ ఫీజు చెల్లించిన వారికి ఫిబ్రవరిలో జరిగే సెమిస్టర్ పరిక్షలు రాసే అవకాశం లేదన్నారు.విద్యార్థులు తప్పకుండా 23 జనవరి లోపు ఫీజు చెల్లించాలని,వివరాల కోసం స్టడీ సెంటర్ ను సంప్రదించాలని ఆయన తెలియజేసారు.

## మొగల్‌పురలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

యాకుత్‌పుర,జనవరి 19 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా శనివారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు బిబిబజార్, తలాబ్‌కట్ట,మొగల్‌పుర,11 నుంచి 1 గంట వరకు అస్రా ఆసుపత్రి, మొగల్‌పుర, పిస్తా హౌస్,మంజలీ బేగం హవేలీ,3 నుంచి 5 గంటలు వరకు పంచమొహల్లా,మొగల్‌పుర,బుస్రా ఆసుపత్రి,హరిబౌలి ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు చార్మినార్ సిబిడి ఎడిఇ మహ్మద్ అఫ్జల్ తెలిపారు.

## గ్యారంటీ పథకాల కోసం ఎదురుచూపులు

ఖైరతాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: ఖైరతాబాద్ ప్రాంతంలో ఇటీవల ప్రజాపాలన గ్యారంటీ పథకాలపై దరఖాస్తులు చేసుకున్న వారు ఇంకెంతకాలం, ఎన్ని రోజులు పడతాయని ప్రశ్నిస్తున్నారు. అధిక శాతం మహిళలు, వృద్ధులు (పింఛన్లు) చేయూత, గ్యాస్, ఇందిరమ్మ ఇళ్లు, మహాలక్ష్మి, గృహలక్ష్మి వంటి వాటికి భారీ సంఖ్యలో దరఖాస్తులు చేసుకుని రోజులు గడుస్తున్నా, ఇంకెప్పుడు ఇస్తారని దరఖాస్తుదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తులు పొందిన వారు త్వరితగతిన విచారణ చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులను, సిబ్బందిని కనుకున్నా కంప్యూటర్‌లో ఫీడ్ అవుతున్నాయని సమాధానం చెబుతున్నారని కొందరు దరఖాస్తు దారులు తెలిపారు.

## ప్రణాళికాబద్ధంగా సమస్యల పరిష్కారం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



కాలనీ వాసులతో ఎమ్మెల్యే

అల్వాల్, జనవరి 19 ప్రభాతవార్త: ప్రజా సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అల్వాల్ డివిజన్ పరిధి లోని ప్రశాంత్‌నగర్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. డ్రైనేజీ ఆధునీకరణ, పార్కు అభివృద్ధి, గణేష్ మండపం నిర్మాణం, కొత్త చెరువులో గుర్రపు డెక్క తొలగింపు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు తదితర సమస్యలకు సంబంధించిన వినతి పత్రాన్ని కాలనీ వాసులు ఎమ్మెల్యేకు అందించారు. సమస్యలు అన్నింటికి పరి ష్కారం చూపుతామని మర్రి ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. సంబంధిత అధికార యంత్రాంగంతో త్వరలోనే సమావేశం అవుతానని వివరించారు. ఈ కార్యక్రమంలో జలమండలి డిజిఎం సాంబయ్య, మేనేజర్ మల్లిఖార్జున్, ఏఇ లక్ష్మీ, సీనియర్ నేతలు డోలి రమేష్, పరమేష్, మల్లేష్, వివిఎన్ రాజు, సంజీవ్ రెడ్డి, గిరి, హనుమంతు, సురేష్, రాజేందర్, మాధవి, రేణుక, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలన్నీ మరింత అభివృద్ధి చెందాలి : జంపనప్రతాప్




కంసరి బజార్ రామాలయంలో పూజలు చేస్తున్న జంపప్రతాప్

కంటోన్మెంట్,జనవరి 19 ప్రభాతవార్త: ప్రపంచ దేశాలన్నీ మరింత అభివృద్ధి చెందాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. శుక్రవవారం కంటోన్మెంట్ కంసరి బజార్‌లోని రామాలయం దేవాలయంలో నిర్వహించిన హన్‌మాన్ చాలీసా ప్రత్యేక పూజల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ సీతారామ చంద్రుల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని మరింత పటిష్టం చేసేందుకు ప్రతి ఒక్కరు ఈ నెల 22వ తేదీన అయోధ్యలో జరిగే రామాలయ ప్రారంభోత్సవ వేడుకల్లో ప్రతి ఇంట్లో దీపావళి వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రాము గౌడ్, చైర్మన్ శ్రీనివాస్, కార్యదర్శి నాగరాజు, ఆలయ సభ్యులు బాల్‌రామ్‌తో పాటు సంతోష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## చిత్తారమ్మ తల్లికి తలంబ్రాలు సమర్పించిన బిజెపి నాయకులు కూన శ్రీశైలంగౌడ్



నిజాంపేట్, జనవరి 19, ప్రభాతవార్త : గాజులరామారాం శ్రీ చిత్తారమ్మ తల్లి జాతర ప్రారంభం సందర్భంగా శుక్రవారం మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ అమ్మవారిని దర్శించుకుని, పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు శ్రీశైలంగౌడ్‌కు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ ప్రజల ఇలవేల్పుగా భావించే శ్రీ చిత్తారమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు ప్రజలందరిపై మెండుగా ఉండాలని, ప్రతి ఏటా జరిగే అమ్మవారి జాతరకు ఈ ఏడాది కూడా ప్రజలంతా తరలివచ్చి మొక్కులు చెల్లించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కూన అంతయ్యా గౌడ్, కెకెఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్‌గౌడ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి బాలరాజు,ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొంపల్లి, జనవరి 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, పర్యావరణ అండ్ అటవీశాఖ మంత్రి కొండా సురేఖను శుక్రవారం టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అటవీ భూముల పరిరక్షణ, కొంపల్లి నుండి బహదూర్‌పల్లి వరకు అలాగే గండిమైసమ్మ చౌరస్తా నుండి ప్రగతి నగర్ చౌరస్తా వరకు నిర్మించనున్న రోడ్డు మధ్యలో ఉన్న అటవీ భూముల సేకరణ అంశాల పట్ల చర్చించారు.

## అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట సందర్భంగా నగరంలో 'శ్రీరామచంద్ర విజయోత్సవ రథ యాత్ర'



సమావేశంలో మాట్లాడుతున్న మహాస్రింగ్‌దాస్

సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: అయోధ్యలో శ్రీరామమందిరం ప్రారంభోత్సవం సందర్భంగా జరుగుతున్న ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని ఈ నెల 22వ తేదీన హైదరాబాద్ నగరం లో ప్రత్యేకంగా 'శ్రీరామచంద్ర విజయోత్సవ రథ యాత్ర'ను నిర్వహిస్తున్నామని ఇస్కాన్ కుకట్‌పల్లి శాఖ తెలిపింది. ఈ మేరకు శుక్రవారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఇస్కాన్ కుకట్‌పల్లి శాఖ అధ్య క్షుడు మహాసింగ్‌దాస్, కో–ఆర్డినేటర్ మాతాజీ శ్రీవాణి, ప్రతినిధులు వెంకటేశ్వర్‌రావు, సునీల్, ఉత్తమ్ తదితరులు మాట్లాడుతూ ఈ రథ యాత్ర హైదర్‌నగర్‌లో ప్రారంభమై బాలానగర్‌లోని మెట్రో స్టేషన్ వరకు కొనసాగు తుందన్నారు. రథం పైన శ్రీరామచంద్రుడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాల ఊరేగింపు కొనసాగు తుందని, ఈ రథ యాత్రలో వేలాది మంది భక్తులు పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## వేగంగా కొనసాగుతున్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునరాభివృద్ధి పనులు

మెట్టుగూడ, జనవరి 19 ప్రభాతవార్త: దక్షిణం వైపు ఉన్న పునాదులకు సంబంధించిన పనులు దాదాపు 80 శాతం పూర్తయ్యాయి. అదేవిధంగా బేస్‌మెంట్ 1 స్లాబ్ పనులు 80 శాతం, బేస్‌మెంట్ 2 స్లాబ్ పనులు 60 శాతం పూర్తి అయ్యాయి. దక్షిణం వైపున ఉన్న గ్రౌండ్‌ఫ్లోర్ నుంచి బయలుదేరే ప్రయాణికుల కోసం డ్రాప్ ఆఫ్ జోన్‌గా ఉండగా బేస్‌మెంట్ 1 దక్షిణ వైపు తిరుగు ప్రయాణంలో వచ్చే ప్రయాణికుల కోసం పికప్ జోన్ ఉంటుంది. దాదాపు 200 కార్లు బేస్‌మెంట్ 2లో పార్కింగ్ చేసుకొనే సామర్థ్యం కలిగి ఉంటుంది. ప్రస్తుత స్టేషన్ భవనం దక్షిణ వైపున మిగిలిన నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయడానికి వాహనాల రాకపోకలు సజావుగా సాగించేందుకు వీలుగా తత్కాలిక రోడ్డును ఏర్పాటు చేశారు. అదేవిధంగా దక్షిణం వైపు ఉన్న భవన నిర్మాణం పనులు 45 శాతం, కాలంల పనులు 45 శాతం, గ్రౌండ్ ఫ్లోర్ స్లాబ్ పనులు 30 శాతం పూర్తయ్యాయి. 11కెవి విద్యుత్ స్థానంలో 33కె.వీ విద్యుత్ కెపాసిటిగల రెండు సబ్‌స్టేషన్ పనులు వేగంగా సాగున్నాయి. ఉత్తరం వైపున ఆరు అంతస్తుల భవనం పనులు 50శాతంపూర్తయ్యాయి. కొత్త పాదాచారుల వంతెన నిర్మాణం పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా దక్షిణ మధ్యరైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ మాట్లాడుతూ ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా స్టేషన్ పునరాభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. స్టేషన్‌లో నిర్మించే భవనంలో ప్రయాణికులకు ఆధునిక నిర్మాణాలు, ప్రపంచ స్థాయి సౌకర్యాలు ఉండబోతున్నాయన్నారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని వెల్లడించారు. భద్రతాపరమైన అన్ని చర్యలను జాగ్రత్తగా పాటిస్తూ నిర్మాణ పనులను సక్రమంగా చేపట్టాలని అధికారులకు సూచించామని చెప్పారు.

### మంత్రిని కలిసిన శేరిలింగంపల్లి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వీ.జగదీశ్వర్‌గౌడ్

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 19, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహను శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్‌గౌడ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలబొకె అందజేసి అభినందనలు తెలియజేశారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందేవిధంగా ప్రభుత్వ దవాఖానాల అభివృద్ధి పనులు చేపట్టాలని మంత్రిని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రాష్టట ంలో ప్రజా ప్రభుత్వ స్థాపన ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి ముందడుగు పడిందని అన్నారు. మును ్ముందు శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆకాంక్షించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు శ్రీధర్ మృతి

సికింద్రాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: అనారోగ్యంతో మృతి చెందిన సీతాఫల్‌మండి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత శ్రీధర్ మృతిపట్ల సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమ సమయంలో 2001 నుండి పాల్గొని చురుకైన పాత్రను పోషించారని పద్మారావు గౌడ్ తెలిపారు. ఆయన భౌతిక కాయాన్ని పద్మారావు గౌడ్ సందర్శించి నివాళులు అర్పించారు.

# దంతాల ఇంప్లాంట్‌లో ఆధునిక పద్దతులు

**విజయ డెంటల్ క్లీనిక్ డాక్టర్ విజయ్‌సింహరాజు**



విజయ్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ విజయ్‌సింహరాజు

హైదరాబాద్, జనవరి 19, ప్రభాతవార్త : దంతాల ఇంప్లాంట్ విధానంలో అత్యాధునిక విధానాలను అనుసరిస్తూ నోటి సహజత్వ నిర్మాణంతో అతుకులు లేని ఏకీకరణ విధానాన్ని అనుసరిస్తున్నట్లు నగరంలోని కొండాపూర్, మదీనాగూడలోని విజయ్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ విజయ్‌సింహరాజు తెలిపారు. సున్నితమైన పద్దతులను అనుసరించడం, మత్తు మందు ఎంపికలో సరైన విధానాన్ని అనుసరించడం, ఇంప్లాంట్ ప్రక్రియ మొత్తం ఒత్తిడి లేని సానుకూల అనుభవాన్ని జోడించడం వల్ల సరైన ఫలితాలు లభిస్తాయని ఆయన స్పష్టం చేశారు. 3డీ స్కాన్లు, వర్చువల్ ప్లానింగ్‌తో పాటు అత్యాధునిక ఇమేజింగ్ టెక్నాలజీ రోగి ప్రత్యేకమైన నోటి శరీర నిర్మాణ శాస్త్రాన్ని అనుసరించి చికిత్స అందిస్తారు. ఇన్వాసివ్ పద్దతులను ఉపయోగించి నైపుణ్యం దంత శస్త్రవైద్యులు దవడ ఎముకలో దంత ఇంప్లాంట్లను సమర్థవంతంగా జోడిస్తారు. దీనివల్ల దంతాలు ఒకదానితో మరొకటి కలిసిపోయి బలమైన పునాదు లుగా పని చేస్తాయి. ఒకరోజులోనే సాధారణ జీవనవిధానాన్ని అనుసరించే అవకాశం ఉంటుంది. ఈ విధానాల వల్ల పలుమార్లు వైద్యుల వద్దకు వెళ్లడం, చికిత్సలు కొనసాగించడం వంటి సమస్యలకు విముక్తి లభిస్తుంది. తక్షణ పునరుద్దరణ వల్ల రోగులకు సహజంగా కనిపించే చిరునవ్వు, ఉచ్చారణ వంటివి లభిస్తాయి. దీనివల్ల రోగిలో పూర్వపు విశ్వాసం కలుగుతుంది. రోగికి సౌకర్యం, సంతృప్తి, నోటి ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా అత్యాధునిక పరిష్కారాలను అందించే విధానాలను అనుసరిస్తున్నట్లు డాక్టర్ విజయ్ అన్నారు.రోగి విషయంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవడం జరుగుతుందని, ప్రోస్టోడాంటిస్టులు వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా వ్యక్తీకరించిన చికిత్సా ప్రణాళికలను అందిస్తారు, రోగికి ఒక పంటి మార్పిడి కాని, పూర్తి నోటి పునరుద్దరణ గాని అత్యంత సహజసిద్దమైన క్రియాత్మక ఫలితాలను సాధించేందుకు ప్రత్యేక శ్రద్ద కనబరుస్తామని ఆయన అన్నారు. అందుకే సరైన సంరక్షణతో ఈ ఇంప్లాంట్లు జీవితకాలం పాటు కొనసాగుతాయని దంతచికిత్స విధానంలో 16 ఏళ్ల అనుభవం ఉన్న డాక్టర్ విజయం తెలియజేశారు.

## వైద్యుడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలి

సైఫాబాద్, జనవరి 19 ప్రభాతవార్త: పవిత్రమైన వైద్య వృత్తిలో కొనసాగుతూ యువకులకు మాయ మాటలతో లోబర్చుకుని హోమో సెక్స్‌కు పాల్పడుతున్న వైద్యుడిపై ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని బాధితురాలు, వైద్యుని భార్య విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మౌలాలికి చెందిన బాధితురాలు అంజుమ్ బేగం, ఆమె సోదరుడు రహీమతుల్లా, తల్లి సజ్మా ఉన్నీసాతో కలసి మాట్లాడారు. మౌలాలి, హెచ్‌పి కాలనీకి చెందిన డాక్టర్ జవ్వాద్ అలిఖాజాతో 2014లో తనకు వివాహం జరిగిందని, తమకు ఇద్దరూ పిల్లలు ఉన్నారని అంజుమ్ బేగం తెలిపారు. వివాహ సమయం లో తమ తల్లిదండ్రులు జవ్వాద్‌కు కట్నకానుకల కింద 25 లక్షలు నగదు, 30 తులాల బంగారం ఇవ్వడం జరిగిందన్నారు. అంతలోనే తమ పుట్టింటి నుంచి అదనపు కట్నం తీసుకురావాలని వేదింపులకు గురిచేశారని, అయినప్పటికి తన వైవాహిక జీవితం, పిల్లల భవిష్యత్తు కోసం అన్ని వేదింపులు భరించానని ఆమె కన్నీటి పర్యవంతమయ్యారు. వైద్య వృత్తిలో ఉంటూ యువత ను లక్ష్యంగా పెట్టుకుని హోమో సెక్స్‌కు పాల్పడుతున్న జవ్వాద్‌పై ప్రభుత్వం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి కఠినంగా శిక్షించి, తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలని ఆమె సిఎం రేవంత్‌రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

## జీఓ 59ని దుర్వినియోగం చేసి వందల కోట్ల ప్రభుత్వ భూమి ప్రైవేటు పరం

**నానక్‌రాంగూడ ప్రభుత్వ భూముల అన్యాక్రాంతంపై సమగ్ర విచారణ చేపట్టాలి: ఎమ్మెల్యే గాంధీ**



నానక్‌రాంగూడ సర్వే నెంబరు 149ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి తదితరులు

గచ్చిబౌలి, జనవరి 19 ప్రభాతవార్త: పేదప్రజల సంక్షేమం కోసం గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీఓ 59ని ఆసరాగా చేసుకొని కొంతమంది అక్రమార్కులు నానక్‌రాంగూడలో వందల కోట్ల విలువైన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించిన విషయమై వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని, జీఓ 59 కింద చేసిన రెగ్యులరైజేషన్లను రద్దు చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబాలతో కలిసి నానక్‌రాంగూడలోని సర్వే నెంబరు 149ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి మండల పరిధిలోని నానక్‌రాంగూడ సర్వే నెంబరు 149లో మొత్తం 82ఎకరాల ప్రభుత్వ స్థలం ఉందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగా, కొందరు అధికారుల అండదండలతో అక్రమార్కులు ఈ భూమిలోని 7ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేశారన్నారు. జీఓ 59కింద ఎన్నికలకు రెండు రోజుల ముందు, ఫలితాలకు ముందు రోజు, ఫలితాలు వెలువడిన రెండు రోజుల తరువాత మొత్తం 4విడతల్లో రెగ్యులరైజేషన్ చేయడం జరిగిందన్నారు. ఎటువంటి నిర్మాణాలు లేకుండా ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంలో అసలు సంబంధం లేని కొంతమంది నాయకులు, వారి కుటుంబ సభ్యులు, అనుచరులకు రెగ్యులరైజేషన్ చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గోపన్‌పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు సురేందర్, అతని కుటుంబ సభ్యులు, అనుచరుల పేరుమీద వేల గజాల చొప్పున రెగ్యులరైజ్ చేశారని, రెగ్యులరైజ్ జరిగిన భూమి కొన్ని గంటల్లోనే చేతులు మారి నిర్మాణ సంస్థల చేతుల్లోకి వెళ్లడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ నాయకులు, నానక్‌రాంగూడ గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రజల జీవనోపాధిపై అనాగరిక దాడులు చేస్తున్న మోడీ ప్రభుత్వం

### కేంద్ర కార్మిక సంఘాల పిలుపు




ప్రసంగిస్తున్న ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా

చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: దేశం కోసం శ్రమిస్తున్నన కార్మిక, రైతుల జీవితాలు, జీవనోపాధిపై నిరంతరాయంగా అనాగరిక దాడులను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం చేస్తోందని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ఉపప్రధాన కార్యదర్శి ఎం.నరసింహా ఆరోపించారు. బిజెపి ప్రభుత్వ కార్మిక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని కోరుతూ శుక్రవారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో హైదరాబాద్ జిల్లా కార్మిక, ఉద్యోగ, కిసాన్‌మోర్చా సంఘాల జేఏసీ 'హైదరాబాద్ జిల్లా సదస్సు' నిర్వహించింది. ఈ సదస్సులో కమతం యాదగిరి(ఏఐటియుసి), ఎస్.కుమార్(సిఐటియు), శివబాబు(ఐఎఫ్‌టియు), కె.శ్రీనివాస్(హెచ్ఎంఎస్), అరుణ(ఐఎఫ్‌టియు), ఆంజనేయులు(ఐఐయుటియుసి)ల అధ్యక్షవర్గంగా, ముఖ్యఅతిథులుగా ఎం.నరసింహా(ఎఐటియుసి), ఎం.వెంకటేశ్(సిఐటియు), ప్రవీణ్(ఐఎఫ్‌టియు), భరత్(ఏఐయుటియుసి)లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎం.నరసింహా మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పరిపాలనాధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తూ, రాజ్యాంగసంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రజల హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించే గొంతుకలను అణచివేస్తోందని మండిపడ్డారు. పోరాడి తెచ్చుకున్న 44 కార్మిక చట్టాలను మోదీ ప్రభుత్వం రద్దుచేసి, కార్మిక చట్టాలను 4కోడ్‌లుగా విభజించి కార్మికులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చివేసిందన్నారు. ఈకోడ్‌లతో దేశంలోని కార్మికులంతా హక్కులు, సామాజికభద్రతను కోల్పోయి రోడ్డునపడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సులో అనూరాధ, జనార్దన్, ఏఐటియుసి నేతలు బొడ్డుపల్లి కిషన్, సిహెచ్.జంగయ్య, కొంరెల్లి బాబు, కాశయనయ, ఐఎఫ్‌టియు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్విన్‌కాలనీలో వేమన జయంతి



వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న రెడ్డి సోదరులు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 19, ప్రభాతవార్త : యోగి వేమన రచించిన శతకాలు తరతరాలకు జీవితసారాన్ని సత్యాన్ని తెలిపే గొప్ప కవితలని వైఎస్ఆర్ సేవా సమితి సభ్యులు కొనియాడారు. యోగి వేమన జయంతిని పురష్కరించుకుని వైఎస్ఆర్ సేవా సమితి ఆధ్వర్య ంలో శుక్రవారం వివేకానంద నగర్ కాలనీ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, పండ్ల పంపిణీ నిర్వహించారు. ఆల్విన్‌కాలనీ రాజేశ్వరి వృద్ధాశ్రమంలో వివేకానందనగర్ కాలనీ రెడ్డి సోదరుల ఆధ్వర్యంలో యోగి వేమన చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమంతో పాటు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానందనగర్ కాలనీ సీనియర్ సిటీజన్స్ ప్రెసిడెంట్ పుల్లారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, కొండారెడ్డి, కసిరెడ్డి, రామలింగేశ్వర్‌రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి

నాంపల్లి, జనవరి 19 ప్రభాతవార్త : ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థ ధార్మిక పరివార్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో హిందూ దేవాలయాల పరిరక్షణ కోసం అహర్నిశలు కృషిచేస్తున్న మహోన్నతులకు ధార్మిక సేవారత్న అవార్డులతో ఘనంగా సత్కరించనున్నట్లు ధార్మిక పరివార్ వ్యవస్థాపక కార్యదర్శి బాలశ్రీనివాస్ మీడియాకు తెలిపారు. 21 ఆదివారం మధ్యాహ్నం 2గంటల నుండి జరిగే ఈ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీనటుడు తనికెళ్ళ భరణి, గౌరవ అతిథులుగా ఐఆర్ఎస్.కృష్ణకొండిన్య, బిర్లామందిర ప్రధాన అర్చకుడు ఎం.లక్ష్మీనరసింహాచార్యులు, ఎం.వెంకట సుబ్బారావు, గణపతిశర్మ, కేదార్ శంకర్, అనూహ్యారెడ్డి, మూర్తి తదితర ప్రముఖులు పాల్గొంటారని, అధికసంఖ్యలో ఆధ్యాత్మికవేత్తలు, దైవభక్తులు, ఔత్సాహికులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని బాలశ్రీనివాస్ కోరారు.

### పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరుకాపులకు అధికసీట్లు కేటాయించాలి

చిక్కడపల్లి, జనవరి 19 ప్రభాతవార్త: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మున్నూరుకాపులకు అధికసీట్లు కేటాయించాలని తెలంగాణ మున్నూరుకాపు యువజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దశరథం అన్ని పార్టీలను డిమాండ్ చేశారు. శుక్రవారం చిక్కడపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో తెలంగాణప్రభుత్వం నియమించబోయే నామినేటెడ్ పదవుల్లో కూడా ఈ వర్గాలకు సముచితస్థానం కల్పించాలని అన్నారు. ప్రతి జిల్లా కేంద్రంలో విద్యార్థుల కోసం బాల, బాలికల వసతి గృహాలు ఏర్పాటు చేయాలని, జిల్లా, నియోజకవర్గం, మండల కేంద్రాల్లో మున్నూరుకాపులకు భవనాల కోసం కేటాయించి నిధులు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.మహేందర్, నాయకులు జంగిలి అఖిల్‌ప్రసాద్ పాల్గొన్నారు.



మాదాపూర్‌లో జరిగిన ఓ ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

## దేవాలయం శుభ్రం

కంటోన్మెంట్, జనవరి 19 ప్రభాతవార్త: అయోధ్యలో రామ జన్మ విగ్రహ ప్రతిష్టాపన వేడుకల ను పురస్కరించుకొని శుక్రవారం కంటోన్మెంట్ 6వ వార్డు బాడ్‌బండ్‌లో ప్రసిద్ధిగాంచిన హన్‌మాన్ దేవాలయంలో శుభ్రంగా చేశారు.



తాడ్‌బండ్ హన్‌మాన్ దేవాలయాన్ని శుద్ధి చేస్తున్న మల్కా కొమురయ్య


తెలంగాణ ప్రభుత్వం
**హైదరాబాద్ మహానగర పాలక సంస్థ** GHMC
EE సర్కిల్-30, బేగంపేట, సికింద్రాబాద్ జోన్
కొటేషన్లు పొందడానికి ప్రకటన

**ప్రకటన నం.12/సీల్డు కొటేషన్లు/EE-30/SDZ/GHMC/2023-2024, తేది: 19.01.2024**
క్ర.సం.1. ఈ క్రింది పేర్కొన్న ఐటమ్‌లకు తయారీదారులు/ఫ్యాబ్రికేటర్/అధీకృత డీలర్లు/ఏజెన్సీలు వగైరాల నుండి సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. పని పేరు: కేలండర్ సంవత్సరం 2024కు, సర్కిల్–30 (బేగంపేట) సికింద్రాబాద్ జోన్, GHMC క్రింద వార్డ్‌ల నం.లు 147-బన్సీలాల్‌పేట, 148-రామ్‌గోపాల్‌పేట, 149-బేగంపేట, మరియు 150-మోండా మార్కెట్ కార్పోరేటర్ డివిజన్‌లో మాన్యువల్ పద్ధతి మరియు మెకానికల్‌చే నాలాల వార్షికంగా పూడిక తీతలు మరియు వరద నీటి కాల్వల పనులకు సీల్డు కొటేషన్‌లు కోరబడుతున్నవి. అవసరమైన ఐటమ్‌లు: 1) గ్లౌవ్స్–18" పొడవు వగైరా పూర్తిగా (జంటలు), 2) జాకెట్‌ల సరఫరా 2"90 GSM ధర, రవాణా మరియు ఇతర ఛార్జీలు వగైరా కలిపి పూర్తిగా (జంటలు), 3) సేఫ్టీ బూట్లు సరఫరా, అందవేత ధర, రవాణా మరియు అన్ని ఛార్జీలు వగైరా కలిపి పూర్తిగా (జంటలు), 4) బకెట్ క్లీనింగ్ యంత్ర నియామకం: 10 HP మోటార్‌లతో పనిచేసే బకెట్ సహాయంతో మరియు గట్టి మట్టి బురద/పూడికలను అనువైన సైజ్ బకెట్, అనుపరాడ్‌లు ఉపయోగించి, తొలగించడానికి వరద నీటి కాలువల పైప్ ద్వారా మరియు బాక్స్ వరద నీటి కాల్వల మురికి తొలగింపు బండిలో నింపడం మరియు స్లడ్జ్/సిల్ట్‌లను తొలగించి 5 కిమీలలో ఉన్న లోయర్ ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఇంటర్మీడియట్ బదిలీ కేంద్రానికి రవాణా తరలింపు అంతకూ అద్దె, ఇంధన ఛార్జీలు మరియు ఇతర ఆపరేషన్, నిర్వహణ ఛార్జీలు వగైరా, పూర్తిగా (Rmt). డాక్యుమెంట్ డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ, సమయం/కొటేషన్‌ల దాఖలు ముగింపు తేదీ, సమయం: కొటేషన్‌ల ప్రారంభం: 20.01.2024 ఉ.10.30 గం., దాఖలు ముగింపు: 24.01.2024 సా.5.00 గం.లలో అధికారి పేరు, చిరునామా, సెల్ నం: సీల్డు కొటేషన్‌లు EE, సర్కిల్–30, GHMC, సికింద్రాబాద్ కార్యాలయంలో: 24.01.2024న లేదా ముందుగా సా.5.00 గం. దాఖలు చేయవచ్చును. సెల్ నం: 9849906750/7331181426. **గమనిక:** యూనిట్‌లతో రేటు ప్రతిపాదించబడును. పైన పేర్కొన్న ఐటమ్‌లకు తదుపరి వివరాలు మరియు పూర్తి ప్రత్యేక నిర్దిష్టతలకు GHMC వెబ్‌సైట్: https://ghmc.gov.in/ నుండి పొందవచ్చును. కొటేషన్‌లను ఆన్‌లైన్ ఇ-మెయిల్ ID: eec30reports@gmail.com ద్వారా దాఖలు చేయవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్–30, బేగంపేట
**DIPR.No.9575-PP/CL/Advt/1/2023-24, తేది: 19.01.2024**



**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, AT HYDERABAD**
**O.S. NO.6157 OF 2023**
**Between:**
**(1) Chukka Satyanarayana,** S/o. Late Dr.Chukka Subrahmanya Narasimha Rao, Aged about: 48 Years, Occ: Software Engineer,R/o. Presently residing at 622, Berwick Valley Ln, Cary, NC, 27513, USA.
**(2) Smt.Chukka Suseela,** W/o. Late Dr.Chukka Subrahmanya Narasimha Rao, Aged about:72 Years, Occ: Housewife,
**(3)Chukka Padma Lakshmi,** D/o. Late Dr.Chukka Subrahmanya Narasimha Rao, W/o. Sri Latchireddi Seethapathi Rao, Aged about: 45 Years, Occ:House Wife,
1 to 3 are
R/o.Native of Plot No.6, Navodaya Colony, Khairatabad, Srinagar Colony, Hyderabad-73, Telangana State.
**(4) Smt.Chukka Sitaram,**
W/o. Late Sri Satyanarayana, Aged about: 99 Years, Occ: Household, 7-2-46, Enugula gummala street, Ullithota Veedhi, Rajahmundry (Urban), Rajahmundry, East Godavari, A.P.
Plaintiff No.2 to 4 are being represented by the Plaintiff No.1, who is their GPA Holder vide Reg.GPA bearing No.79/2020, dated: 19.12.2020 **...PLAINTIFFS**
**AND**
**1. M/s. The Thasildhar, MRO, Ameerpet, Hyderabad.**
**2. All Concerned ....DEFENDENTS**
**To**
**All Concerned**
**TO WHOM SO EVER IT MAY CONCERN**
Please take notice, that the above named Plaintiffs filed the above suit to declare the plaintiff No.1 to 4 as the only legal heirs of Late Dr.Chukka Subrahmanya Narasimha Rao. The above suit is posted on 26.02.2024 at 10.30 AM in the above said court, if anybody having any claim or objection may approach this Hon'ble Court with valid documents either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.
**//BY ORDER OF THE COURT//**
**Sd/- M/s.BOMMI LAW ASSOCIATES**
**B.SREEHARI, PALLAPU MAHESH**
**K.ANIL KUMAR & M.RAVINDHAR Advocates,**
**# D.No.1-52/2A, 302, B.M. Mansion, Gafoor Nagar, Inorbit Mall Road, Madhapur, Hyderabad-500 081, Telangana State.**
**9848048640; 9948885013**



**IN THE COURT OF THE XI ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT. AT: L.B.NAGAR**
**I.A.NO.703 OF 2023**
**IN**
**M.V.OP.NO.286 OF 2021**
**BETWEEN:**
**Venkata pulla Rao**
**....Petitioner/Respondent No.1**
**AND**
**1. Pusala Uday Shekhar**
**.....Respondent/Petitioner**
**2. Mohd.Mahaboob**
**....Respondent No.2/Respondent No.2**
**To,**
**1.Pusala Uday Shekhar,**
**S/O. Pakeeraiah, Aged about 35 years, Occ: Business,**
**R/O. H.no.1-70, Panjerla,**
**Kottur Mandal,**
**Ranga Reddy, District.**
Please take notice that Petitioner/ Respondent No.1, herein have filed a Section-5 Limitation Act. Petition I.A.NO.703/2023 IN M.V.O.P 286/ 2021 against you and others before Honble XI Additional District Judge Ranga Reddy District. At. L.B.Nagar. The case is posted on 15-02-2024 for your appearance. You are here by directed to appear in person on **15-02-2024** at 10.30 A.M before The Honble XI Additional District Judge Ranga Reddy District. At. L.B.Nagar, failing which the case will be decided in your absence.
**By the order of the court**
**PRADEEP MUTHYALA**
**D.RAJESH KUMAR, ADVOCATE**
**Flat No.201 Sri YLNS Nilayam, Warasiguda, Secunderabad-500061**



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-2, 1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD**
**OA NO 639 OF 2023.**
**Union Bank Of India (Madhapur) ...Applicant**
**AND**
**CIPEL ....Defendant**
**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**
**To,**
**1. (D4). M/S Kompass Infrastructures Pvt Ltd**
**Regd Office # 108, Challa Pride**
**No: 7-2-1735 & 7-2-1813/5/A**
**CZECH Colony Sanathnagar,**
**Hyderabad 500018.**
Please take the summons in the above O.A.No.639 of 2023 filed by the applicant for recovery of money of RS. 1,45,36,147.00 PS /- against you. The Hon'ble Tribunal has ordered summons to you by way of paper publications in "VARTHA" daily news paper and posted matter to 19-02-2024.
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the Defendants are directed as under:
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/ or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **19-02-2024** at 10:30 A.M. at Debts Recovery Tribunal-II, Ist Floor, Triveni Complex, Abids, Hyderabad-500 001 in person or by an advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default, the application will be heard and determined in your absence.
Given under my Hand and Seal of the Tribunal on this the 3rd day of January, 2024
**By Order of the Tribunal**
**Registrar**
**Debts Recovery Tribunal-2**
**Hyderabad.**

## ఉప్పల్ నుంచి అయోధ్యకు యజ్ఞోపవీతం



రామ జన్మభూమి అయోధ్యకు తరలిస్తున్న యజ్ఞోపవీతములకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, వీరారెడ్డి తదితరులు

**ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త :** అయోధ్యలోని రామాలయంలో కొలువు దీరనున్న రామలక్ష్మణ, అంజనేయస్వాముల కోసం వెండితో పాటు స్వచ్ఛమైన ముత్యాలతో తయారు చేసిన యజ్ఞోపవీతములకు శుక్రవారం ఉప్పల్ నల్ల చెరువు కట్ట వద్ద ఉన్న శ్రీ లక్ష్మి హయగ్రీవస్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ నల్ల వీరారెడ్డి, నల్ల సుధీర్‌రెడ్డిల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో నల్ల వీరారెడ్డి కటుంబ సభ్యులు వెండి యజ్ఞోపవీతములను తయారు చేసి అయోధ్యకు తరలించడం అభినందనీయమన్నారు. అయోధ్యకు వెళ్లి ఈనెల 22న రామ మందిరంలో వీటిని ఆలయ కమిటికి అందజేయడం హర్షనీయమన్నారు. రామమందిరంలో బాలరాముడికి ప్రాణప్రతిష్ట జరిగే విషయం తెలిసిందే. అదే రోజు నల్ల వీరారెడ్డి కుటుంబ సభ్యులు దయారు చేసిన యజ్ఞోపవీతములను శ్రీరామచంద్రమూర్తి, లక్ష్మణస్వామి, అంజనేయస్వామిలకు బహుకరించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రసాద వితరణ చేశారు.పూజారి కన్నయ్య పంతులు, రాఘవేంద్ర పంతులు, సతీష్, నవీన్, రాహుల్ పంతులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ గంధం జ్యోష్న నాగేశ్వర్ రావు, బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్, పోగుల దయాకర్‌రెడ్డి, ఆకుల మహేందర్, గోపు సదానంద్, గడ్డం పాపిరెడ్డి, కోల రవికుమార్‌గౌడ్, గుడి మధుసూధన్ రెడ్డి, నిరంజన్‌చారి, అన్న బాలకృష్ణ, కడిగె శేఖర్, జెట్ట కిషోర్,పల్లె రాజ్ కుమార్‌గౌడ్, వేణుగోపాల్‌రెడ్డి, సోమిరెడ్డి, మోహన్‌రెడ్డి, అకిటి బాల్‌రెడ్డి, మాస శేఖర్, టిడిపి నేత పబ్బతి శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీకి విద్యుత్ బిల్లులు పోస్ట్ చేసిన నాగోల్ వాసులు



విద్యుత్ బిల్లులు పోస్ట్ చేస్తున్న సతీష్‌రెడ్డి, సతీష్‌యాదవ్

**హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 200 యూనిట్లలోపు విద్యుత్ బిల్లుల రద్దుకు సంబంధించి ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి విద్యుత్ బిల్లులను పోస్టుల ద్వారా పంపించామని టిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ వై.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాగోల్ గ్రామంలో శుక్రవారం విద్యుత్ బిల్లులను పోస్ట్ ద్వారా సోనియాగాంధీకి పంపించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ వచ్చాక రెండోసారి బిల్లు వచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్నాటకలో మాదిరిగా 200యూనిట్లలోపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వచ్చే నెలలో మాఫీ కాకుంటే లక్షల్లో విద్యుత్ బిల్లులు ఢిల్లీకి పంపిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్టు తమ కరెంటు బిల్లులు సోనియాగాంధీనే కట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలలో చెప్పినట్టు 200యూనిట్ల వరకు విద్యుత్ బిల్లు మాఫీ చేయకపోవడంతో కరెంటు బిల్లు స్లిప్, గతంలో కాంగ్రెస్ నాయకులు చెప్పిన మాటల వీడియోతో కూడిన పెన్ డ్రైవ్, కరెంటు బిల్లు మాఫీ చేయాలని కోరుతూ సోనియాగాంధీకి లేఖ రాశామని తెలిపారు. కరెంటు బిల్లులు ఎలా ఉంటాయో సోనియాగాంధీకి కూడా తెలియాలనే లెటర్లు పోస్ట్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగోల్ బస్తీ మహిళలతో పాటు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు సతీష్‌యాదవ్, మొగుళ్ళ జగన్మోహన్‌రెడ్డి, కట్ట ఈశ్వరయ్యగౌడ్, షఫీ పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్ రేషన్ డీలర్ల ఎంపికలో అక్రమాలపై కార్పొరేటర్ అనితారాణి ఫిర్యాదు

### రద్దు చేసి అర్హులకు కేటాయించాలని వినతి

**సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం బడంగ్‌పేట్‌కు మంజూరైన నాలుగు కొత్త రేషన్‌షాపులకు సంబంధించి రేషన్ డీలర్ల ఎంపికలో అవకతవకలు జరిగినందున వెంటనే రద్దు చేయాలని కార్పొరేటర్ బంగారు అనితారాణి ప్రభాకర్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ మేరకు ఆమె కలెక్టర్‌తో పాటు కందుకూరు ఆర్డీఓ, బాలాపూర్ తహసీల్దార్ కార్యాలయాల్లో వేర్వేరుగా వినతి పత్రాలను సమర్పించారు. బడంగ్‌పేట్‌లో చాలా సంవత్సరాల నుండి ఒకే ఒక్క రేషన్‌షాపు ఉండడంతో పెరిగిన జనాభా, కార్డుదారుల కారణంగా గత ప్రభుత్వం నాలుగు కొత్త రేషన్‌షాపులను కేటాయించిందని వినతిపత్రంలో కార్పొరేటర్ వివరించారు. అయితే రాజకీయజోక్యం, అవినీతి, బంధుప్రీతి కారణంగా అర్హులైన వారికి కాకుండా ఆర్థికంగా బాగా స్థిరపడిన వారికి, స్థానిక కార్పొరేటర్ల కుటుంబాలకు చెందిన వారికి డీలర్‌షిప్‌లు వచ్చాయని ఆమె ఆరోపించారు. ఈ నేపథ్యంలో విచారణ జరిపి మంజూరైన 22, 23, 24, 25 రేషన్ దుకాణాలకు సంబంధించి ఎంపిక చేసిన డీలర్‌షిప్‌లను రద్దుచేసి మరోసారి నోటిఫికేషన్ జారీ చేసి అర్హులైన పేద నిరుద్యోగ మహిళలకు కొత్త రేషన్‌దుకాణాలను కేటాయించాలని ఆమె కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలి : ఆర్టీఓ వి.సుభాష్‌చంద్రారెడ్డి



ఆర్టీఏ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, వాహనదారులు

**మలక్‌పేట, జనవరి 19 ప్రభాతవార్త :** వాహనదారులు రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని ఈస్ట్‌జోన్ ఆర్టీఓ వెదిరె సుభాష్‌చంద్రారెడ్డి పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా మూసారాంబాగ్‌లోని ఆర్టీఏ కార్యాలయంలో ఆర్టీఓ సుభాష్‌చంద్రారెడ్డి ఆధ్వర్యంలో అధికారులు, వాహనదారులతో రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లు ధరించాలని, కార్లు నడిపేవారు సీట్టు బెల్టులు పెట్టుకోవాలని సూచించారు. నూతనంగా వస్తున్న కార్లు తదితర వాహనాలలో సీట్టు బెల్టులు పెట్టుకుంటేనే ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకుంటాయని, వాహనాలు నడిపేవారు తప్పనిసరిగ్గా సీటు బెల్టులు ధరించాలని పేర్కొన్నారు. ప్రతి వాహనానికి పొల్యూషన్ సర్టిఫికేట్ తీసుకోవాలని కోరారు. మైనర్లకు వాహనాలను ఇవ్వవద్దని సూచించారు. ప్రతి వాహనం ఫిట్‌నెస్‌గా ఉండాలన్నారు. ఈ నెల 7వ తేదీనుండి 17వ తేదీవరకు సుమారు 126 ట్రావెలింగ్ బస్సులను తనిఖీలు చేయడం జరిగిందన్నారు. సరైన నియమ, నిబంధనలను పాటించడానికి వాహనాలకు రూ. 94 వేల చలాన్లు విధించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవిఐలు రమేష్‌బాబు, అరుణ, ఏఏలు విజయ్, ప్రవీణ్, మధుకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను గౌరవించాలని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతి



ఎమ్మెల్యేకు మల్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న మలిదశ ఉద్యమకారులు

**తుర్కయాంజాల్, జనవరి 19 ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని ఉద్యమం చేసి పది సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో నష్టపోయిన ఉద్యమకారులు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి సమస్యలు వివరించారు. ఈ సందర్భంగా మలిదశ ఉద్యమ నాయకులు బోసుపల్లి వీరేష్ కుమార్ మాట్లాడుతూ తను ఉద్యమంలో పాల్గొన్నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాల్లో తమకు న్యాయం చేస్తానని చెప్పి మోసం చేశారన్నారు. ప్రభుత్వం తమను గుర్తించి ఉద్యమ నాయకులను గౌరవించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో చిలుక మధుసూదన్‌రెడ్డి, ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు జనిగే విష్ణు వర్ధన్, గురిజని వెంకటేష్‌గౌడ్, నరేందర్‌గౌడ్, కొంతం యదిరెడ్డి, దుగ్యాల శ్యామల, అందేకర్ బాబూలాల్, మల్లెల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎయు పరీక్ష ఫీజు గడువు తేదీ పెంపు

**హయత్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ మూడవ, 5వసెమిస్టర్ పరీక్ష ఫీజు చెల్లించడానికి ఈనెల 23 వరకు అవకాశం కల్పించినట్లు హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాయన కేంద్రం కోఆర్డినేటర్ డా.శంకర్ తెలిపారు. ద్వితీయ, తృతీయ సంవత్సరం ట్యూషన్ ఫీజును ఈ నెల 23లోగా చెల్లించిన వారికే పరీక్ష ఫీజు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశముందని వివరించారు. సకాలంలో ట్యూషన్ ఫీజును చెల్లించని వారికి పరీక్ష ఫీజు రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేదన్నారు. విద్యార్థులు విషయాన్ని గమనించి 23లోగా ఆన్‌లైన్‌లో ఫీజును చెల్లించాలన్నారు. వివరాలకు స్టడీ సెంటర్ నెంబరు 73829 29771ను సంప్రదించాలని సూచించారు.

## ఉప్పల్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త :** హబ్సిగూడ సబ్ డివిజన్ పరిధిలో శనివారం విద్యుత్ మరమ్మతులు చేపడుతున్న దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాంరెడ్డి తెలిపారు. హబ్సిగూడ పరిధిలోని ఎన్‌జిఆర్ పీడర్ పరిధిలో ఉదయం 10గంటలనుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. హెచ్‌ఎంటినగర్ స్ట్రీట్‌నెం.1 నుంచి 12, సరస్వతినగర్, బాపూజీనగర్, హైకోర్టు కాలనీ, బ్యాంక్‌కాలనీ, అంబేద్కర్‌కాలనీ, సైంటిస్ట్ కాలనీ, నాగేంద్రకాలనీ, జహీదర్‌నగర్, సాయి ఎన్‌క్లేవ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ తెలిపారు.

## ఉప్పల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎలక్షన్‌రెడ్డి నియామకం

**ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త :** ఉప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎన్.ఎలక్షన్ రెడ్డి నియమితులైయ్యారు. ఈ మేరకు రాచకొండ సిపి సుధీర్‌బాబు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ డిఐగా పనిచేస్తున్న మన్మథకుమార్ ప్రస్తుతం సిఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఇదిలా ఉండగా కొత్త సిఐగా ఎలక్షన్‌రెడ్డిని నియమించారు. శనివారం కొత్త సిఐ బాధ్యతలు స్వీకరిస్తారని అధికారులు తెలిపారు. గతంలో ఉప్పల్‌లో ఎస్ఐగా పనిచేసిన ఎలక్షన్‌రెడ్డి సౌమ్యుడిగా పేరొందారు. తిరిగి ఉప్పల్ సిఐగా వస్తుండడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మీర్‌పేట్ కొత్త ఇన్‌స్పెక్టర్‌గా కాశీవిశ్వనాథ్

**సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్ ఇన్స్‌పెక్టర్‌గా ఎం.కాశీవిశ్వనాథ్ నియమితులయ్యారు. రాచకొండ పోలీస్ కమీషనరేట్ పరిధిలో కమీషనర్ సుధీర్‌బాబు చేసిన ఇన్స్‌పెక్టర్ల బదిలీల్లో భాగంగా మంచాల ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న ఆయనను మీర్‌పేట్‌కు బదిలీ చేశారు. శనివారం ఆయన బాధ్యతలు తీసుకోనున్నారు. కాగా మీర్‌పేట్ ఇన్స్‌పెక్టర్‌గా పని చేస్తున్న ఎం.కిరణ్‌కుమార్ సైబర్ క్రైమ్ విభాగానికి బదిలీ అయ్యారు.

## టిఎస్‌యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** బాలాపూర్, సరూర్‌నగర్ మండలాలల టిఎస్‌యుటిఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ బాలాపూర్ స్కూల్ కాంప్లెక్స్‌లో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ఎ.కృష్ణ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్, సరూర్‌నగర్ టిఎస్‌యుటిఎఫ్ అధ్యక్షులు జి.శంకరయ్య, రమావత్ తావూరియా నాయక్‌లతో పాటు రామానుజన్‌రెడ్డి, బండి గణేష్ కుమార్, శంకర్‌నాయక్, మల్లేష్, ఆంజనేయులు, జంగయ్య, దినేష్‌కుమార్, సురేష్, హుస్సేన్, బీరప్ప, బాలయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంటీ పెద్ద చెరువులో గుర్రపు డెక్క తొలగింపు : కార్పొరేటర్ శాంతిశేఖర్



గుర్రెపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పోరేటర్ శాంతిశేఖర్

**నాచారం, జనవరి 19 ప్రభాతవార్త:** హెచ్‌ఎంటీనగర్ పెద్ద చెరువులో పేరుకుపోయిన గుర్రెపు డెక్క తొలగింపు కార్యక్రమాన్ని శుక్రవారం కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పోరేటర్ శాంతి సాయిజన్ శేఖర్ మాట్లాడుతూ గుర్రపు డెక్కలు విపరీతంగా వచ్చిచేరడంతో నాచారంలో దోమలు మరోసారి విజృంభిస్తున్నాయన్నారు. ఈ సమస్యను ఎప్పటికప్పుడు ఎంటమాలజీ సిబ్బందితో తొలగించినప్పటికి తిరిగి వస్తున్నాయని వారు పేర్కొన్నారు. పైన ఉన్న చెరువుల నుంచి విపరీతంగా రావడంతో తరుచు సమస్య తలెత్తుతుందని అయినప్పటికి ఎంటమాలజీ సిబ్బందితో తొలగింపు ప్రక్రియను చేపడుతున్నామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల ముత్యం రెడ్డి, విఠల్ యాదవ్, సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్న గౌడ్, మక్బూల్, నరసింహ్మారావు, ఎంటమాలజీ సూపర్ వైజర్ నరసింహ పాల్గొన్నారు.

## జిహెచ్‌ఎంసి సూచించిన ప్రదేశాలలోనే నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలు వేయాలి : పంకజ

**హైదరాబాద్, జనవరి 19 ప్రభాతవార్త:** జిహెచ్‌ఎంసి సూచించిన ప్రాంతాలలోనే వ్యర్థాలను వేయాలని నిబంధనలను అతిక్రమిస్తే కఠినచర్యలు తప్పవని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజ తెలిపారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను యూజర్ ఛార్జీలు చెల్లించకుండా ఉండటానికి ప్రైవేట్ ట్రక్కుల వారు అక్రమంగా వివిధ ప్రదేశాలలో, రోడ్ ప్రక్కల డంపింగ్ చేస్తున్నారని, దీంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఇబ్బందులను తొలగించటానికి జిహెచ్ ఏంసి కొన్ని ప్రదేశాలను గుర్తించడం జరిగినదని, ఆ ప్రదేశాలలోనే వ్యర్థాలను డంపింగ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆలా చేయని వారికీ జరిమానా విధించాలని జిహెచ్‌ఎంసి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను యూజర్ ఛార్జీలు చెల్లించకుండా రోడ్ ప్రక్కల డంపింగ్ చేస్తున్న వారికి జరిమానాలు విధించాలని డిప్యూటీ కమీషనర్‌లను, సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఎల్‌బినగర్ జోన్‌లో వ్యర్థాలను డంపింగ్ చేయాల్సిన ప్రాంతాలుగా కాప్రా సర్కిల్‌లోని సాకేత్ డంపింగ్ పాయింట్, ఉప్పల్ సర్కిల్‌లోని దేవేందర్‌నగర్ డంపింగ్‌పాయింట్, హయత్‌నగర్‌లోని జిఎస్ఐ రోడ్ డంపింగ్ పాయింట్‌లను ఏర్పాటు చేశామని తెలిపారు. వ్యర్థాలు, కూల్చివేతకు సంబంధించిన చెత్తను జిహెచ్‌ఎంసి సూచించిన పాయింట్ల వద్ద మాత్రమే వేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పరామర్శ



కుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని శుక్రవారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరామర్శించారు. రాంరెడ్డినగర్‌లో నివసించే సంతోష్, సంధ్యల కుమార్తె కృతి ఇంటిముందు ఆడుకుంటుండగా 2 రోజుల క్రితం వీధి కుక్కలు గాయపర్చిన విషయంతెలిసిందే. అయితే విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మలక్‌పేట యశోధ ఆసుపత్రికి వెళ్లి చిన్నారి కుటుంబ సభ్యులను పరామర్శించి చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. చిన్నారి కుటుంబానికి ప్రభుత్వం నుంచి తగు చేయూత అందిస్తామని ఆయన పేర్కొన్నారు. వీధి కుక్కల బెడద అరికట్టేందుకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు గంధం నాగేశ్వర్‌రావు, బన్నాల ప్రవీణ్,డివిజన్ అధ్యక్షుడు డా.బి.వి.చారి, కార్యదర్శి సోమిరెడ్డి, కాలేరు జైనవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముడి విగ్రహా ప్రతిష్ట వీక్షించండి



బాలరాముడి చిత్రపటానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్

**ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త :** అయోధ్యలో ఈనెల 22న జరిగే బాల రాముడి విగ్రహా ప్రతిష్ట కార్యక్రమం వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం రామంతాపూర్ ప్రధాన రహదారిలో బాలరాముడి భారీ చిత్రపటాన్ని ఆయన అవిష్కరించి పూజలు చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ప్రభాకర్ మాట్లాడుతూ ప్రధాని మోదీ సహకారంతో అయోధ్యలో భవ్య రామ మందిర నిర్మాణం విజయవంతంగా పూర్తి అయ్యిందని, విగ్రహా ప్రతిష్ట కార్యక్రమాన్ని వీక్షించేందుకు అన్నిచోట్ల ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు కార్యక్రమాన్ని తిలకించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు ఎం.జగదీష్, రేవు నరసింహ, సోమశేఖర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, నారాయణదాసు,ఎల్లాచారి, మహేశ్వర్‌రెడ్డి, తిరుపతయ్య, వెంపటి శ్రీనివాస్, అనిల్, రమేష్, ఆనంద్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి : కార్పొరేటర్ చేతన



వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారిని పరామర్శిస్తున్న కార్పొరేటర్ చేతన

**ఉప్పల్, జనవరి 19 ప్రభాతవార్త :** హబ్సిగూడ డివిజన్ పరిధిలో వీధి కుక్కల బెడద అరికట్టాలని స్థానిక కార్పొరేటర్ కక్కిరేణి చేతన పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మలక్‌పేట యశోధ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మున్సిపల్ అధికారులతో కలిసి చిన్నారి కృతితోపాటు, ఆమె తల్లిదండ్రులను పరామర్శించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వీధి కుక్కల బెడద అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. చిన్నారి కుటుంబానికి తమ వంతు చేయూత అందిస్తామన్నారు. మున్సిపల్ అధికారులు దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు డాక్టర్ జవియానాయక్, డా.రంజిత్ పలువురు బిజెపి నేతలు పాల్గొన్నారు.

## మైనార్టీ గురుకులంలో అడ్మిషన్లు : ప్రిన్సిపల్

**తుర్కయాంజాల్, జనవరి 19 ప్రభాతవార్త :** తెలంగాణ మైనార్టీ బాలుర గురుకుల విద్యా సంస్థలో 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ తరగతుల్లో ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ముషీరాబాద్ మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.నర్సింహ పేర్కొన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 5వ తరగతిలో విద్యనభ్యసించేందుకు మైనార్టీ విద్యార్థులకు మొదటి ప్రాధాన్యం ఉంటుందని, మిగిలిన సీట్లను ఎస్సీ, ఎస్టీ, బిసి, ఒసిలకు డ్రా పద్ధతిన ఎంపిక చేస్తామన్నారు. అసక్తి గల విద్యార్థులు ఈ నెల 18 నుంచి ఫిబ్రవరి 8 వరకు ఆన్‌లైన్‌లో వెబ్ సైట్ https://tmreistelangana.cgg.gov.inలో సంబంధిత ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 6,7,8 తరగతుల్లోని ఖాళీల భర్తీ, జూనియర్ కళాశాలలో ప్రథమ సంవత్సరం ప్రవేశాలకు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. వివరాలకు మైనారిటీ గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ లేదా 7995057875, 9908146808 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని తెలిపారు.

## వడ్డెర వృత్తిదారుల క్యాలెండర్ ఆవిష్కరణ



వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**తుర్కయాంజాల్, జనవరి 19 ప్రభాతవార్త :** తుర్కయాంజాల్ వడ్డెర వృత్తిదారుల సంఘం అధ్యక్షులు నర్ర పాండు ఆధ్వర్యంలో శుక్రవారం వడ్డెర వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు ఇడ్డగొట్టి సాయిలు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లపు విఘ్నేశ్‌లు మాట్లాడుతూ వడ్డెర వృత్తిదారులకు క్వారీలపై గుట్టలపై పూర్తి హక్కులు, వడ్డెర వృత్తిదారుల సొసైటిలకు రుణాలు, 50 సంవత్సరాలు నిండిన వడ్డెర వృత్తిదారులకు పింఛన్, భీమా సౌకర్యంతో పాటు అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వడ్డెర ఫెడరేషన్‌కు చైర్మన్‌ను నియమించి, నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర సోషల్ మీడియా కన్వనర్ దేరంగుల రామకృష్ణ, కొమ్మరాజుల శ్రీనివాస్, గండికోట సత్యం, బాయ్ ముత్య శ్రీనివాస్, చంద్రసేన్, దేరంగుల వినయ్, 23 వ వార్డు కౌన్సిలర్ రామావత్ కళ్యాణ్‌నాయక్, కాకుమాన్ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## బడంగ్‌పేట్‌లో ఆర్టీసి బస్ టెర్మినల్ ప్రారంభం : మేయర్ పారిజాత



బస్ టెర్మినల్‌ను ప్రారంభిస్తున్న మేయర్ పారిజాత

**సరూర్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని బడంగ్‌పేట్ చౌరస్తాలో శుక్రవారం ఆర్టీసి బస్ టెర్మినల్ ప్రారంభమైంది. ప్రయాణికుల సౌకర్యార్థం ఈ టెర్మినల్‌ను మిధాని డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి హాజరైన కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి స్థానిక 32వ డివిజన్ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్‌తో కలిసి బస్ టెర్మినల్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మిధాని డిపో మేనేజర్ ఆంజనేయులు, కార్పొరేషన్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, నాయకులు రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, వల్లపు సుభాన్ యాదవ్, దీక్షిత్, ఆర్టీసి కంట్రోలర్, సిబ్బంది పాల్గొన్నారు.

**మంత్రి కోమటిరెడ్డి, అడిషనల్ కలెక్టర్‌లను కలిసిన పారిజాత**

కాగా మేయర్ పారిజాత రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్‌లను కలిసారు. మర్యాదపూర్వకంగా వారిని కలిసి ఆమె సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, పన్నాల రాజేందర్‌రెడ్డి, చిగిరింత దయాసాగర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : మక్బూద్ అహ్మద్



బల్మూరి వెంకట్, మహేష్‌కుమార్‌గౌడ్‌లను సన్మానిస్తున్న మక్బూద్ అహ్మద్

**మలక్‌పేట, జనవరి 19 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సెట్విన్ సంస్థ మాజీ చైర్మన్ మక్బూద్ అహ్మద్ పేర్కొన్నారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఎమ్మెల్సీలుగా నామినేషన్లు వేసిన బల్మూరి వెంకట్, మహేష్‌కుమార్‌గౌడ్‌లను మక్బూద్ అహ్మద్ శాలువాలతో ఘనంగాసన్మానించి పుష్పగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బల్మూరి వెంకట్, మహేష్‌కుమార్‌గౌడ్ లతో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. పార్టీకోసం పని చేసేవారికి ఎల్లప్పుడూ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ కాంగ్రెస్ ఒబిసి సెల్ వైస్ చైర్మన్ చౌకి రవికుమార్, నాయకులు అరవింద్‌కుమార్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా సంరెడ్డి



సురేందర్‌రెడ్డిని అభినందిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి తదితరులు

**మలక్‌పేట, జనవరి 19 ప్రభాతవార్త :** భాగ్యనగర్ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా రెండవసారి సంరెడ్డి సురేందర్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా బిజెపి అధ్యక్షుడిగా రెండవసారి సంరెడ్డి సురేందర్‌రెడ్డిని నియమించడం అభినందనీయమని, ఆయన సారథ్యంలో పార్టీ మరింత బలోపేతమవుతుందన్నారు. అనంతరం సురేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు నాతో కలిసి పార్టీని విస్తరించడానికి అన్ని విధాలుగా సహకరించాలని, పార్టీని మరింత పటిష్టం చేయడానికి కృషి చేస్తామన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో హైదరాబాద్ ఎంపి స్థానాన్ని బిజెపి కైవసం చేసుకోవడానికి శ్రమిస్తామన్నారు. తనను అధ్యక్షుడిగా నియమించినందుకు ప్రధాని మోడి,జాతీయాధ్యక్షుడు జెపి నడ్డా, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలో బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేసారు. ఈ నెల 22వ తేదీన అయోధ్యలో జరిగే శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, గౌర దేవేందర్, యాదగిరి సురేందర్, కొప్పుల దినేష్, సంతోష్, దినేష్, మనోజ్, ఉదయ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## 22న పెద్దఅంబర్‌పేట ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**హయత్‌నగర్, జనవరి 19 ప్రభాతవార్త:** అయోధ్య శ్రీరామ జన్మభూమిలో 22న మధ్యాహ్నం బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవం సందర్భంగా పెద్దఅంబర్‌పేటలోని ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయంలో ఉదయం 5.35 గంటలకు సీతారామచంద్రస్వామి ఉత్సవ మూర్తులకు అభిషేకం అలంకరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు. 8 గంటలకు విష్ణుసహస్రనామ స్తోత్ర పారాయణం, 10.30 నుంచి 12.30 గంటల వరకు శ్రీరామనామ పారాయణం ఉంటుందన్నారు. మధ్యాహ్నం 12.45కు అయోధ్య వెళ్లిన కరసేవకులకు సన్మానం, ఒంటి గంటకు ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులంతా సకాలంలో హాజరై పూజా కార్యక్రమాలలో పాల్గొనాలని వారు కోరారు.



రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్యతోపాటు రాజుబాబు, ఆర్లకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం (ప్రభాతవార్త, తుర్కయాంజాల్)